ప్రశ్నించడం కోసం...?

RNI NO. TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి

తెలుగు దిన పత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 3 సంచిక :124 శనివారం ఫిబ్రవరి 28 2026, పేజీలు - 4 వేల : 2/-

epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA /ANDHRAPRADESH



- వైమానిక దాడులు, ప్రతిదాడులతో పరిస్థితి ఆందోళనకరం
- మృతుల సంఖ్యపై ఇరుపక్షాల విభిన్న వాదనలు
- దురంద్ లైన్ వెంబడి ఘర్షణలు కొనసాగనున్న సూచనలు

# పాక్ ఆఫ్ఘన్ సరిహద్దులో... ఉద్రిక్తతలు ఉధృతం









ఇస్లామాబాద్, ఫిబ్రవరి 27 (మనప్రజాప్రతినిధి): పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్ మధ్య పరిస్థితులు తీవ్రరూపు దాల్చాయి. ఆఫ్ఘన్‌లోని ప్రధాన నగరాలపై పాకిస్థాన్ సైన్యం వైమానిక దాడులు నిర్వహించగా, తాలిబన్లు ప్రతీకార చర్యలకు సిద్ధమయ్యాయి. "ఇక మా ఓపిక నశించింది, ఇది బహిరంగ యుద్ధం" అని పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా అసిఫ్ ప్రకటించడంతో ఉద్రిక్తత మరింత పెరిగింది. పాకిస్థాన్ సైన్యం కాబూల్, కంధహార్, పక్తియా ప్రాంతాల్లోని తాలిబన్ సైనిక స్థావరాలు, ప్రధాన కేంద్రాలు, ఆయుధ నిల్వ కేంద్రాలపై వైమానిక దాడులు చేపట్టినట్లు పాక్ వర్గాలు వెల్లడించాయి. ఈ దాడుల్లో 133 మంది తాలిబన్ యోధులు మరణించారని, 200 మందికి పైగా గాయపడ్డారని పేర్కొన్నారు. 27 పోస్టులను ధ్వంసం చేశామని కూడా ప్రకటించారు.అయితే పాకిస్థాన్ వాదనను తాలిబన్లు ఖండించాయి. తమవైపు ఎనిమిది మంది మాత్రమే మరణించారని, 13 మంది పౌరులు గాయపడ్డారని తెలిపాయి. ప్రతిదాడుల్లో 55 మంది పాక్ సైనికులు మరణించారని, 19 పోస్టులను స్వాధీనం చేసుకున్నామని తాలిబన్ ప్రతినిధులు పేర్కొన్నారు. ఇరుపక్షాలూ వెల్లడిస్తున్న సంఖ్యలను స్వతంత్రంగా ధృవీకరించే పరిస్థితి ప్రస్తుతం లేదు.దాడుల అనంతరం ఆత్మాహుతి దళాలను సిద్ధం చేసినట్లు ఆఫ్ఘన్ వర్గాలు పేర్కొన్నాయి. పేలుడు పదార్థాలతో సిద్ధంగా ఉన్న ప్రత్యేక బెటాలియన్ ఫోటోలను విడుదల చేశాయి. 2,600 కిలోమీటర్ల పొడవైన దురంద్ లైన్ వెంబడి తమ చర్యలు కొనసాగుతాయని తాలిబన్ అధికార ప్రతినిధి తెలిపారు. ఈ పరిణామాలపై అంతర్జాతీయ సమాజం ఆందోళన వ్యక్తం చేస్తోంది. పరిస్థితి మరింత విషమించే అవకాశం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# శిక్ష విధించిన జడ్జికి బెదిరింపులు బిజ్‌నోర్‌లో కలకలం....



- -హత్య కేసులో ఇద్దరికి జీవిత ఖైదు
- -తీర్పు అనంతరం జడ్జికి బెదిరింపులు
- -న్యాయమూర్తికి అదనపు భద్రత ఏర్పాటు

బిజ్‌నోర్, ఫిబ్రవరి 27 (మనప్రజాప్రతినిధి): కారుతో ఢీకొట్టి ఒక వ్యక్తిని హత్య చేసిన కేసులో ఇద్దరు నిందితులకు జీవిత ఖైదు శిక్ష విధించగా, వారు న్యాయమూర్తిని బెదిరించిన సంఘటన ఉత్తరప్రదేశ్‌లోని బిజ్‌నోర్‌లో చోటుచేసుకుంది. ఈ ఘటనతో కోర్టు ప్రాంగణంలో ఉద్రిక్తత నెలకొంది.

2

# సీఎం రేవంత్‌కు బండి సంజయ్ బహిరంగ లేఖ

- హామీల అమలుపై తీవ్ర విమర్శలు
- రైతు భరోసా నిధుల విడుదలకు డిమాండ్
- నిధులు జమ చేయకపోతే రాష్ట్రవ్యాప్త ఆందోళన హెచ్చరిక

హైదరాబాద్, ఫిబ్రవరి 27 (మనప్రజాప్రతినిధి): తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డికు కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ బహిరంగ లేఖ రాశారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఆ లేఖలో విమర్శించారు. ఎన్నికల సమయంలో వాగ్దానాలు చేసి, ఆ తరువాత మాట తప్పడం కాంగ్రెస్ పార్టీకి అలవాటేనని ఎద్దేవా చేశారు. మున్సిపల్ ఎన్నికలు పూర్తికాగానే రైతు భరోసా నిధులు విడుదల చేస్తామని ఫిబ్రవరి 4న మిర్యాలగూడలో ముఖ్యమంత్రి ప్రకటించారని, అయితే ఇప్పటి వరకు నిధులు జమ కాలేదని నిలదీశారు. లక్షలాది

2

# ఢిల్లీ ఎక్సైజ్ కేసులో కవితకు క్లీన్‌చిట్

- -23 మందిపై అభియోగాలు కొట్టివేత
- -కుట్ర, నేరపూరిత ఉద్దేశం లేదని కోర్టు వ్యాఖ్య
- -సీబీఐ విధానంపై న్యాయస్థానం తీవ్ర వ్యాఖ్యలు




న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27 (మనప్రజాప్రతినిధి): మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు ఢిల్లీ రౌజ్ అవెన్యూ కోర్టు క్లీన్‌చిట్ ఇచ్చింది. ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కేసును స్పెషల్ జడ్జి జితేంద్ర సింగ్ ఇవాళ కొట్టిపారేశారు. ఈ కేసులో నిందితులుగా ఉన్న మొత్తం 23 మందిని అభియోగాల నుంచి విముక్తి కల్పిస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియాతో పాటు కవితను కూడా డిశ్చార్జ్ చేసినట్లు కోర్టు పేర్కొంది. సీబీఐ దర్యాప్తు చేపట్టిన ఈ కేసులో ఎటువంటి కుట్ర, నేరపూరిత ఉద్దేశం నిరూపించబడలేదని న్యాయస్థానం స్పష్టం చేసింది. నిందితులపై ప్రత్యక్ష ఆధారాలు చూపించలేకపోయిందని వ్యాఖ్యానించింది. కేవలం అప్రూవర్ ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా కేసు నమోదు చేయడం సరికాదని కోర్టు

2

# తెలంగాణ ఉపముఖ్యమంత్రి తో చంద్రబాబు భేటీ

- -క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వక భేటీ
- -వివాహ కార్యక్రమానికి ఆహ్వానం
- -రెండు రాష్ట్రాల నాయకుల సౌహార్దం ప్రతిఫలనం



అమరావతి, ఫిబ్రవరి 27 (మనప్రజాప్రతినిధి): తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మరియు మంత్రి శ్రీధర్ బాబు ఇవాళ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా పరస్పర శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. మార్చి 5న హైదరాబాద్‌లో జరగనున్న తన కుమారుడు చిరంజీవి సూర్య విక్రమాదిత్య వివాహ

2

# అవినీతి అరాచకమే కాంగ్రెస్ పాలన జోడెడ్లు కేటీఆర్

- -ఆలంపూర్ విజేతలకు ఘన సన్మానం
- -కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు
- -మళ్లీ కేసీఆర్ నాయకత్వంలో గులాబీ జెండా ఎగురుతుందన్న

2



# కుక్క కాటు నిర్లక్ష్యం చేస్తే ప్రాణహాని

- -రేబిస్ ప్రమాదం ఎప్పుడూ గుర్తుంచుకోవాలి
- -వెంటనే ప్రథమ చికిత్స, టీకాలు తప్పనిసరి
- -ఆహారంలో జాగ్రత్తలు, వైద్య సూచనలు పాటించాలి

2



మన ప్రజాప్రతినిధి దినపత్రిక



# ఢిల్లీ ఎక్సైజ్ కేసులో కవితకు క్లీన్‌చిట్

మెదటి పేజీ తరువాయి



అభిప్రాయపడింది.ఒకవేళ ఇలాంటి విధానాన్ని అనుమతిస్తే రాజ్యాంగ సూత్రాలను ఉల్లంఘించినట్లవుతుందని న్యాయమూర్తి పేర్కొన్నారు. నిందితుడికి క్షమాభిక్ష ఇచ్చి అప్రూవర్‌గా మార్చి, అతని వాంగ్మూలం ఆధారంగా ఇతరులను తప్పుపట్టడం సరైంది కాదని ఖండించారు. ఈ నేపథ్యంలో సీబీఐ అధికారులపై శాఖాపరమైన దర్యాప్తు ఆదేశాలు జారీ చేయనున్నట్లు తెలిపారు. ఈ తీర్పు నేపథ్యంలో కవిత తన సామాజిక మాధ్యమ ఖాతాలో 'సత్యమేవ జయతే' అని స్పందించారు. 2022 జూలై 20న లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా సీబీఐ కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. తాజా తీర్పుతో ఈ కేసుకు ముగింపు పలికినట్లైంది.

# శిక్ష విధించిన జడ్జికి బెదిరింపులు బిజ్‌నోర్‌లో కలకలం

మెదటి పేజీ తరువాయి



2024లో జరిగిన ఈ కేసును అదనపు జిల్లా, సెషన్స్ జడ్జి నిజేంద్ర కుమార్ విచారించారు. నిందితులుగా తేలిన జైదీప్, పింటూ చౌహాన్‌లకు జీవిత ఖైదు విధిస్తూ తీర్పు వెలువ రించారు. కోర్టులో తీర్పు ప్రకటించగానే నిందితులు ఆగ్రహంతో స్పందించారు. "మీ ఇల్లు ఎక్కడో తెలుసు, మిమ్మల్ని విడిచిపెట్టేది లేదు" అంటూ జడ్జిని బెదిరించారని సమాచారం. ఈ సంఘటనతో భద్రతా సిబ్బంది వెంటనే జోక్యం చేసుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. కోర్టు ఆవరణలో అదనపు భద్రతా చర్యలు చేపట్టారు. నిందితుల బెది రింపుల నేపథ్యంలో జడ్జికి అదనపు భద్రత కల్పించినట్లు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సంగ్రామ్ సింగ్ తెలిపారు. న్యాయవ్యవస్థపై ఇలాంటి చర్యలను సహించబోమని పోలీసులు స్పష్టం చేశారు. కేసు నేపథ్యంలో మరింత అప్రమత్తంగా ఉండాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు

# సీఎం రేవంత్‌కు బండి సంజయ్ బహిరంగ లేఖ

మెదటి పేజీ తరువాయి

మంది రైతులు పెట్టుబడి సాయం కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. మూడో విడతతో కలిపి రూ.27 వేల కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.రైతు భరోసా నిధులను తక్షణమే రైతుల ఖాతాల్లో జమ చేయాలని కోరుతూ, ఆలస్యం చేస్తే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ప్రభుత్వం మాట తప్పితే రైతుల ఆగ్రహాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని పేర్కొన్నారు. అలాగే పేదల ఇళ్ల



కూల్చివేతల విషయంలో ప్రభుత్వం ఉత్సాహం చూపుతోందని మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి ఆరోపణలపై విచారణ జరిపించే ధైర్యం ప్రభుత్వానికి లేదని విమర్శించారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెబుతారని బండి సంజయ్ వ్యాఖ్యానించారు.

# కోల్‌కతాలో భారీ భూకంపం....

- ప్రజల్లో భయాందోళన
- 5.5 తీవ్రతతో భూకంపం తీవ్ర సంభాష్యాంశం
- బంగ్లాదేశ్‌లోని కేంద్రంతో తీవ్ర ప్రకంపనలు



కోల్‌కతా, ఫిబ్రవరి 27 (మనప్రజాప్రతినిధి): పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతా నగరంలో గురువారం మధ్యాహ్నం భారీ భూకంపం సంభవించింది. నేషనల్ సెంటర్ ఫర్ సీస్మోలజీ (ఎన్‌సీఎస్) తెలిపిన వివరాల ప్రకారం, భూకంపం శు క్రవారం మధ్యాహ్నం 1:22 గంటలకు రిక్టర్ స్కేల్‌పై 5.5 తీవ్రతతో ఆకట్టుకుంది. భూకంప కేంద్రం బంగ్లాదేశ్‌లోని నేలలోని 10 కిలో మీటర్ల లోతులో ఉన్నట్లు కూడా తెలిపింది. ఎన్‌సీఎస్ తెలిపిన వివరాల ప్రకారం, భారత్‌బంగ్లాదేశ్ సరిహద్దు సమీపంలోని పలు జిల్లాలపై కేంద్రంగా ఉన్న ఈ భూకంపానికి ప్రభావం ఉన్నట్లు గుర్తించారు. కోల్‌కతాలోని పలు ప్రాంతాల్లో కూడా భూప్రకంపనలు స్పష్టంగా కనిపించాయి. ప్రాకటనికంగా భూగర్భం కదలికల తీవ్రత కారణంగా ఇళ్లలోని వస్తువులు, ఫ్యానులు ఊగిపోయడం, భవనాలద్వారా వైరుధ్యంగా కంపనాలు నమోదు కావడంతో స్థానిక జనాల్లో తీవ్ర ఆందోళన జరిగాయి. భయాందోళన చేతులు, కోల్‌కతా నగరంలోని వేలాది మంది ప్రజలు తమ ఇళ్లను, కార్యాలయాలను వదలి తెరాసరోపుల్లోకి పరుగులు తీశారు. ఒకటే సమయంలో అకస్మాత్ ప్రకంపనలు జరుగడంతో కొంతమంది చిన్నబావులైన పరోక్ష గాయాలతో ఆసుపత్రులను చేరుకున్నారు. అధికారికంగా ఇంకా తీవ్రమైన ఆర్తిక నష్టాల సమాచారం తెలియాల్సి ఉంది. ఇప్పటికే సోషల్ మీడియాలో ఈ భూకంపానికి సంబంధించిన వీడియోలు వైరల్‌గా మారి ప్రజల్లో మరింత ఆందోళనను పెంచుతున్నాయి. సంబంధిత అధికారాలు భూకంప లక్షణాలు, భవిష్యత్ రిక్చర్స్ ప్రభావాల పట్ల ప్రజలను జాగ్రత్తగా ఉండమని సూచించాయి. ఇంకా ప్రాదేశిక పరిస్థితి, నష్టాల పూర్తి వివరాలు సేకరించబడనున్నాయి

# మిస్టరీగా మారిన 38 మంది మావోయిస్టుల ఆచూకీ

-'వాంటెడ్' జాబితా నుంచి 38 మంది తొలగింపు
-సంఖ్య 55 నుంచి 11కి పడిపోవడం చర్చనీయాంశం
-సమాచారం లభించలేదని డీజీపీ వివరణ
-కుటుంబాల్లో ఆందోళన, ఆచూకీ కోసం ఎదురుచూపులు



హైదరాబాద్, ఫిబ్రవరి 27 (మన ప్రజాప్రతినిధి): దశాబ్దాల క్రితం నమ్మిన సిద్ధాంతం కోసం అడవిబాట పట్టిన 38 మంది మావోయిస్టుల పేర్లను తెలంగాణ పోలీసులు తమ 'వాంటెడ్' జాబితా నుంచి తొలగించడం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. వారు ప్రస్తుతం బతికే ఉన్నారా, లేక కాలగర్భంలో కలిసిపోయారా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ పరిణామం తమ వారు ఒకరోజు తిరిగి వస్తారనే ఆశతో ఉన్న కుటుంబాల్లో తీవ్ర ఆందో ళనను రేకెత్తిస్తోంది. గత ఏడాది వరకు తెలంగాణకు చెందిన 55 మంది మావో యిస్టులు అడవుల్లో క్రియాశీలకంగా ఉన్నారని పోలీసులు వెల ్లడించగా, తాజాగా ఆ





సంఖ్యను కేవలం 11కి తగ్గించారు. ఈ విషయంపై రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి స్పందిస్తూ ఇటీవల లొంగిపోయిన అగ్రనేతలను విచారించి నప్పటికీ ఈ 38 మంది గురించి స్పష్టమైన సమాచారం లభించలేదని తెలిపారు. వారు చాలాకాలం క్రితమే పార్టీని వీడి ఉండవచ్చని లేదా మారుపేర్లతో ఎక్కడో రహస్యంగా జీవిస్తూ ఉండవచ్చని అంచనా వేస్తున్నట్లు వివరించారు. అందుకే వారిని జాబితా నుంచి తొలగించినట్లు స్పష్టం చేశారు.అయితే మాజీ మావో యిస్టు నేత జంపన్న వాదన భిన్నంగా ఉంది. అడవుల్లో అనారోగ్యం, అంతర్గత విభేదాలు లేదా ఎదురుకాల్పుల్లో మరణాలు చోటుచేసుకున్నా అవి బహిరంగంగా బయటపడకపోవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. దీంతో ఈ 38 మంది పరిస్థితిపై అనేక అనుమానాలు తలెత్తుతున్నాయి. అధికా రికంగా ఎలాంటి ఆధారాలు బయటకు రాకపోవడంతో స్పష్టత లేకుండానే ఈ నిర్ణయం తీసుకున్నారా అన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. దేవరకొండ సత్యనారాయణ అలియాస్ బుక్క సత్తన్న, కొల్లు శ్రీనివాసరెడ్డి, రంగు అరుణ, కాశబోయిన స్వరూప తది తరుల కుటుంబ సభ్యులు తమ వారి ఆచూకీ కోసం పోలీస్ స్టేషన్లను ఆశ్రయి స్తున్నారు. ఏళ్లుగా ఎదురు చూస్తున్న వారికి ఈ తాజా పరిణామం మరింత అనిశ్చితిని కలిగిస్తోంది. ప్రభుత్వం, పోలీసులు స్పష్టమైన సమాచారం అందించి కుటుంబాల ఆందోళన తొలగించాలని వారు కోరుతున్నారు. ఈ అంశంపై మరింత స్పష్టత రావాల్సి ఉంది.

# అవినీతి అరాచకమే కాంగ్రెస్ పాలన జోడెడ్లు కేటీఆర్

మెదటి పేజీ తరువాయి

హైదరాబాద్, ఫిబ్రవరి 27 (మన ప్రజాప్రతినిధి): కాంగ్రెస్ పాలనలో అవినీతి, అరాచకం జోడెడ్లుగా మారా యని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు విమర్శిం చారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీ తరఫున గెలిచిన కౌన్సిలర్లకు ఘన సన్మానం నిర్వహించారు. ఆలంపూర్ నియోజకవర్గంలో విజయం సాధించిన ప్రజాప్రతి నిధులను ఆయన అభినం దించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామి రెడ్డి, ఎమ్మెల్యే విజయుడు తదితర నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ ఆలంపూర్, ఐజ, గద్వాల, వడ్డేపల్లి ప్రాంతాల్లో ప్రజలు బీఆర్ఎస్‌కు విశేష మద్దతు ఇచ్చారని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పటికీ నడిగడ్డలో ప్రజల విశ్వాసం గులాబీ జెండాపైనే ఉందన్నారు. సర్పంచ్ ఎన్నికల నుంచి మున్సిపల్ ఎన్నికల వరకు మెజారిటీ స్థానాలు గెలుచు కోవడం పార్టీ బలాన్ని నిరూపిస్తోందని పేర్కొన్నారు.రాష్ట్రంలో ప్రస్తుతం అరాచక పాలన కొనసాగుతోందని కేటీఆర్ ఆరోపిం చారు. నాగర్‌కర్నూల్‌లో రెండు నెలల పాప మరణ ఘటన, కోదాడలో దళిత యువకుడు కర్ల రాజేష్ లాకప్ డెత్ వంటి సంఘటనలు ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు. ఖమ్మం వెలుగుమట్లలో ఇళ్ల కూల్చివేతలు ప్రజలను రోడ్డున పడేసిన చర్యలని విమర్శించారు. చెక్ డ్యామ్‌లు పేల్చడం,



పల్లె ప్రకృతి వనాల్లో చెట్ల నరుకులు రాష్ట్రాన్ని వెనక్కి నెడుతున్నాయని పేర్కొన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేదని కేటీఆర్ అన్నారు. రైతు బంధు, ఎరువుల సరఫరా అంశాల్లో రైతులు తీవ్ర నిరాశకు గురయ్యారని విమర్శించారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లను ప్రలోభాలకు గురిచేసే ప్రయత్నాలు చేయవచ్చని హెచ్చరిస్తూ, పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మళ్లీ కేసీఆర్ నాయకత్వంలో గులాబీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

# కర్నూలు నర్సింగ్ కళాశాలలో ... కశ్మీరీ విద్యార్థినుల వేధింపుల ఆరోపణలు

కర్నూలు, ఫిబ్రవరి 27 (మనప్రజాప్రతినిధి): కర్నూలులోని ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో చదువుతున్న కశ్మీరీ విద్యార్థినులపై వేధింపులు జరుగుతున్నాయని ఆరోపణలు వెలువడ్డాయి. ఈ విషయంలో తక్షణమే జోక్యం చేసుకోవాలని జమ్మూ కశ్మీర్ స్టూడెంట్స్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కోరింది. రంజాన్ మాసంలో ప్రత్యేక ఏర్పాట్లు నిరాకరించడం, హిజాబ్ ధరించవద్దని ఒత్తిడి చేయడం, మాటలతో దూషించడం వంటి ఘటనలు చోటుచేసుకున్నాయని లేఖలో పేర్కొంది. జాతీయ కన్వీనర్ నాసిర్ ఖుహెమీ వివరాల ప్రకారం, బీఎస్సీ నర్సింగ్ చదువుతున్న దాదాపు 24 మంది కశ్మీరీ విద్యార్థినులు ఈ ఫిర్యాదులు చేశారని తెలిపారు. వీరిలో పలువురు ప్రధానమంత్రి స్కాలర్‌షిప్ పథకం కింద చదువుతున్నవారేనని చెప్పారు. రంజాన్ సందర్భంగా సెహ్రీ, ఇఫ్తార్ కోసం ఏర్పాట్లు చేయమని కోరగా, "మతపరమైన ఆచారాలు పాటించాలనుకుంటే కాలేజీలో ఎందుకు చేరారు?" అని యాజమాన్యం ప్రశ్నించిందని విద్యార్థులు ఆరోపించారు.తమ కశ్మీరీ గుర్తింపు, మతం ఆధారంగా లక్ష్యంగా చేసుకుని వివక్ష చూపుతున్నారని విద్యార్థినులు ఆవేదన వ్యక్తం చేశారు. అనుచిత పదజాలంతో దూషించారని, హిజాబ్ తొలగించాలని ఒత్తిడి చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఘటనల వల్ల విద్యార్థినులు భయం, అవమానం, మానసిక ఒత్తిడికి గురవుతున్నారని తెలిపారు. ఇది వారి విద్యపై ప్రభావం చూపుతోందని పేర్కొన్నారు. ఈ విషయంపై తక్షణమే నిష్పక్షపాత విచారణకు ఆదేశించాలని సంఘం కోరింది. విద్యార్థినుల ప్రాథమిక హక్కులకు రక్షణ కల్పించి, భయరహిత వాతావరణంలో చదువుకునే పరిస్థితులు

# తెలంగాణ ఉపముఖ్యమంత్రి తో చంద్రబాబు భేటీ

మెదటి పేజీ తరువాయి

కార్యక్రమానికి హాజరుకావాలని భట్టి విక్రమార్క ముఖ్యమంత్రిని ఆహ్వానించారు. ఈ ఆహ్వానాన్ని చంద్రబాబు నాయుడు సాదరంగా స్వీకరించినట్లు సమాచారం. ఈ భేటీ రెండు తెలుగు రాష్ట్రాల నాయకుల మధ్య స్నేహపూర్వక సంబంధాలను ప్రతిబింబించిందని రాజకీయ వర్గాలు అభిప్రాయ పడుతున్నాయి. వ్యక్తిగత వేడుకలకు పరస్పరం ఆహ్వానించుకోవడం ద్వారా సౌహార్ద వాతావరణం కొనసాగుతుందని విశ్లేషిస్తున్నారు. రాష్ట్రాల మధ్య పరిపాలన, అభివృద్ధి అంశాలపై కూడా సానుకూల వాతావరణం నెలకొనాలని ఈ సమావేశం సూచనగా భావిస్తున్నారు. ఇద్దరు నాయకులు కొంతసేపు అనౌపచారికంగా చర్చలు జరిపినట్లు సమాచారం.



# కుక్క కాటు నిర్లక్ష్యం చేస్తే ప్రాణహాని

మెదటి పేజీ తరువాయి



ఫిబ్రవరి 27 (మన ప్రజాప్రతినిధి) : పెంపుడు జంతువుల్లో కుక్కలను చాలామంది ప్రేమగా పెంచుకుంటారు. అయితే కొన్నిసార్లు అనుకోకుండా కుక్క కాటుకు గురయ్యే ఘటనలు జరుగు తుంటాయి. ముఖ్యంగా ఇటీవలి కాలం లో వీధి కుక్కల దాడులు పెరుగు తున్నాయి. కుక్క కాటు చిన్న గాయం లా కనిపించినా దానిని అస్సలు నిర్లక్ష్యం చేయ కూడదు. రేబిస్ వంటి ప్రాణాంతక వ్యాధి వచ్చే ప్రమాదం ఉండటంతో వెంటనే సరైన చర్యలు తీసుకోవడం అత్యంత అవసరం. కుక్క కరిచిన వెంటనే భయపడకుండా ముందుగా గాయాన్ని శుభ్రం చేయాలి. సబ్బుతో పాటు శుభ్రమైన ప్రవహించే నీటితో కనీసం పది నుంచి పదిహేను నిమిషాల పాటు గాయాన్ని బాగా కడగాలి. గాయంపై పసుపు, నూనె, మట్టి వంటి పదార్థాలు వేయకూడదు. ఇవి ఇన్ఫెక్షన్ పెరిగే ప్రమాదాన్ని పెంచుతాయి. ప్రథమ చికిత్స చేసిన వెంటనే సమీప ఆసుపత్రికి వెళ్లి వైద్యులను సంప్రదించాలి. గాయం తీవ్రతను బట్టి వైద్యులు రేబిస్ నిరోధక టీకాలు ఇస్తారు. సాధారణంగా నాలుగు నుంచి ఐదు మోతాదుల వరకు టీకాలు అవసరమవుతాయి. అలాగే టెటానస్ టీకా కూడా తప్పనిసరిగా వేయించు కోవాలి. వైద్యుడు సూచించిన మందులను పూర్తి కోర్సుగా వాడాలి. మధ్యలో ఆపివేస్తే ప్రమాదం పెరిగే అవకాశం ఉంటుంది. కుక్క కాటు విషయంలో ఆలస్యం ప్రాణహానికీ దారితీసే అవకాశం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. కుక్క కాటు తర్వాత ఆహారంలో కూడా జాగ్రత్త అవసరం. తీపి పదార్థాలు, కారంగా లేదా పుల్లగా ఉండే ఆహారాలు గాయానికి చికాకు కలిగించవచ్చు. మద్యం పూర్తిగా మానేయాలి. ఇది రోగనిరోధక శక్తిని బలహీనపరుస్తుంది. గాయం ముఖం లేదా నోటి దగ్గర ఉంటే గట్టిగా నమలాల్సిన ఆహారాలు తీసుకోకూడదు. జ్వరం, గాయం చుట్టూ మంట, అసహజ లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించడం మంచిది. కుక్క కాటు చిన్న విషయం కాదని గుర్తుంచుకుని సమయానికి చికిత్స తీసుకోవడం ద్వారా ప్రాణాలను రక్షించుకోవచ్చు.

# విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాల వికాసం

(మనప్రజాప్రతినిధి//ఫిబ్రవరి 27):దొమ్మాట:ఎంపీపీఎస్ దొమ్మాట పాఠశాలలో స్వయం పరిపాల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ బాధ్యతలను స్వీకరించి పాఠశాల నిర్వహణలో పాల్గొన్నారు.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఆర్. వెంకటేశం మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. ఉపాధ్యాయుల పాత్రను తెలుసుకునే విధంగా ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు అధికారులుగా బాధ్యతలు నిర్వహించారు. కలెక్టర్‌గా రెహనా, డీఈవోగా హరిప్రియ, ఎంఈఓగా నక్షత్ర, ప్రధానోపాధ్యాయులుగా లాస్య వ్యవహరించారు.పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



-దొమ్మాట ఎంపీపీఎస్‌లో ప్రత్యేక కార్యక్రమం

# మానవ జీవన వికాసానికి పరిశోధనలే సోపానాలు

హుస్నాబాద్ ఫిబ్రవరి మన ప్రజాప్రతినిధి, 27:హుస్నాబాద్ పట్టణం లోని మాంటిస్సోరి (కృష్ణవేణి) టాలెంట్ హైస్కూల్లో ముందస్తుగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఉమ్మడి మెదక్ జిల్లా తెలంగాణ స్టడీ సర్కిల్ డైరెక్టర్ బండి శ్రీకాంత్ మాట్లాడుతూ పరిశోధనలే అత్యున్నత జీవన విధానానికి సోపానాలుగా మారుతాయని, విద్యార్థి దశ నుంచే ప్రతి ఒక్కరు శాస్త్రీయ విజ్ఞానం పట్ల అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ అబ్దుల్ మన్నన్ మాట్లాడుతూ మానవ మేధస్సుతోనే ఇంతటి ప్రగతి మనం సాధించగలిగమని, విద్యార్థులు గొప్ప పరిశోధనలు చేసిన శాస్త్రవేత్తల జీవిత చరిత్రలు తెలుసుకోవాలని, నేడు సమాజంలో కలవర పెడుతున్న అనేక రుగ్మతల పట్ల దృష్టి సారించి వాటిని నిర్మూలించే దిశగా పరిశోధనలు చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు రూపొందించిన సైన్స్ ప్రాజెక్టులు ఆహుతులను ఆకట్టుకున్నాయి. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు కె. రవీందర్, షాజు థామస్, హెచ్ఎం అబ్దుల్ మన్నన్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు


-ఉమ్మడి మెదక్ జిల్లా టీజీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ బండి శ్రీకాంత్

# ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల పై అలసత్వం వద్దు...

మనప్రజాప్రతినిధి//అక్బర్ పేట్ భూంపల్లి మండల్:ఎస్సీ ఎస్టీలపై తప్పుడు కేసులు నమోదు చేయడం తగదని ,ఎస్సీ, ఎస్టీల కేసులలో అలసత్వం వహిస్తే చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారుమెదక్ జిల్లా కలెక్టరేట్ లో జరిగిన సమీక్ష సమావేశంలో చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ..ఎస్సీ ,ఎస్టీలపై దాడులు జరిగితే అరికట్టలన్నారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల పై అలసత్వం వద్దని సూచించారు. నర్సాపూర్ పెద్ద చింతకుంట గిరిజనులపై జరిగిన దాడి కేసు విచారణలో ఐవోలు మార్చాలని చైర్మన్ ఎస్పీని ఆదేశించారు.జిల్లా కేంద్రంలో అంబేద్కర్ భవనానికి మార్చి 26 వరకు స్థలానికి కేటాయించి భవన నిర్మాణం ప్రారంభించాలని ఆర్డీవోను ఆదేశించారు. హవేలి ఘనపూర్ తదితర గ్రామాలలో నెలకొన్న భూమి సమస్యలను 45 రోజులలో పరిష్కరించాలని ఆదేశించారు. నరసాపూర్ మండలం మమతాబాద్ లోని గిరిజన ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేసి వసతులపై నాణ్యమైన భోజనం పై ఎస్సీ ,ఎస్టీ కమిషన్కు నివేదిక సమర్పించాలని జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని ఆదేశించారు. బాధితులకు నష్ట పరిహారము అందించడంలో నిర్లక్ష్యాన్ని విడనాడాలన్నారు. ఎస్సీ ఎస్టీ బాధితులకు ప్రారంభం కింద డబుల్ బెడ్ రూమ్ లను కేటాయించాలని చైర్మన్ ఆదేశించారు. ఎస్సీ ఎస్టీలపై తప్పుడు కేసులు నమోదు చేయడం తగదని ,ఎస్సీ, ఎస్టీల కేసులలో అలసత్వం వహిస్తే చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు.ఎస్సీ ఎస్టీలపై తప్పుడు కేసులు నమోదు చేయడం తగదని ,ఎస్సీ, ఎస్టీల కేసులలో అలసత్వం వహిస్తే చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు.మెదక్ జిల్లా కలెక్టరేట్ లో జరిగిన సమీక్ష సమావేశంలో చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ..ఎస్సీ ,ఎస్టీలపై దాడులు జరిగితే అరికట్టలన్నారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల పై అలసత్వం వద్దని సూచించారు. నర్సాపూర్ పెద్ద చింతకుంట గిరిజనులపై జరిగిన దాడి కేసు విచారణలో ఐవోలు మార్చాలని చైర్మన్ ఎస్పీని ఆదేశించారు.జిల్లా కేంద్రంలో అంబేద్కర్ భవనానికి మార్చి 26 వరకు స్థలానికి కేటాయించి భవన నిర్మాణం ప్రారంభించాలని ఆర్డీవోను ఆదేశించారు. హవేలి ఘనపూర్ తదితర గ్రామాలలో నెలకొన్న భూమి సమస్యలను 45 రోజులలో పరిష్కరించాలని ఆదేశించారు. నరసాపూర్ మండలం మమతాబాద్ లోని గిరిజన ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేసి వసతులపై నాణ్యమైన భోజనం పై ఎస్సీ ,ఎస్టీ కమిషన్కు నివేదిక సమర్పించాలని జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని ఆదేశించారు. బాధితులకు నష్ట పరిహారము అందించడంలో నిర్లక్ష్యాన్ని విడనాడాలన్నారు. ఎస్సీ ఎస్టీ బాధితులకు ప్రారంభం కింద డబుల్ బెడ్ రూమ్ లను కేటాయించాలని చైర్మన్ ఆదేశించారు. హత్య అత్యాచారం సాంఘిక విష్కరణ తదితర కేసులలో బాధితులకు పక్క ఇండ్లను అందించాలని కోరారు. చరిత్రలోనే రాష్ట్రా ఎస్సీ ,ఎస్టీ కమిషన్ ఆధ్వర్యంలో సైబరాబాద్ మల్కాజ్గిరి హైదరాబాద్ జిల్లాలలో ఎస్సీ ,ఎస్టీ అట్రాసిటీ బాధితులకు డబుల్ బెడ్ రూమ్లను పంపిణీ చేశామని తెలిపారు.వివిధ శాఖ లు అమలు చేస్తున్న పథకాలపై సమీక్ష నిర్వహించారు. మెదక్ పట్టణంలోని సి కార్పొరేషన్ నూతన దుకాణాల సముదాయాలను తక్షణమే నిర్మాణాలను ప్రారంభించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు రాంబాబు నాయక్ జిల్లా అడిషనల్ కలెక్టర్ నగేష్ , జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, షెడ్యూలు కులాల అభివృద్ధి అధికారి విజయలక్ష్మి, గిరిజన అభివృద్ధి అధికారి నీలిమ, ట్రైన్ అధికారి సింధు,డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్ మరియు జిల్లా అధ్యక్షుడు సంజీవ్, దళిత సంఘాల నాయకులు డివిఎంసి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# పోతారం జడ్పీ హైస్కూల్లో ఘనంగా సైన్స్ దినోత్సవం

హుస్నాబాద్ ఫిబ్రవరి మనప్రజా ప్రతినిధ.27: ఫిబ్రవరి 28 న జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా ముందస్తుగా హుస్నాబాద్ మండలం పోతారం( ఎస్) జెడ్పీ హైస్కూల్లో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థిని విద్యార్థులు కృత్యాదార ప్రయోగాలను ను తయారుచేసి ప్రదర్శించడం జరిగింది. సైన్స్ దినోత్సవం సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన క్విజ్, ప్రతిభాపరీక్ష, ఉపన్యాస పోటీ, ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్ సివి రామన్ చిత్రపటానికి మండల విద్యాధికారి, స్కూల్ హెచ్ఎం బండారి మనీలా పూలమాల వేశారు. సైన్స్ దినోత్సవ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన రంగవల్లి, క్విజ్ , ఉపన్యాస పోటీ , సైన్స్ ప్రతిభా పరీక్షలో గెలిచిన వారికి ప్రథమ, ద్వితీయ ,తృతీయ బహుమతులను విద్యార్థులకు అందజేశారు. అనంతరం మండల విద్యాధికారి బండారి మనీలా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సైన్స్ కు సంబంధించిన ఆర్టికల్స్, ప్రయోగ పరీక్షలను ప్రతి ఒక్కరు చేయాలని, సొంతంగా తయారు చేసి ప్రదర్శన ఇవ్వాలని విద్యార్థులకు సూచించారు. సైన్సు ఉపాధ్యాయులు వెల్దండి ఆత్మలింగం, నేతాజీ మాట్లాడుతూ మన చుట్టూ ఉన్న పరిసరాల విషయాలను బాగా పరిశీలించి "లో కాస్ట్ నో కాస్ట్ " మెటీరియల్ తో ఆలోచన చేసి ప్రయోగాలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సుధర్మ ,విమల ,జ్యోతి, స్వప్న ,మోహన్ రెడ్డి , విద్యార్థిని విద్యార్థులు, పోషకులు తదితరులు పాల్గొన్నారు.



# ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య: సూరంపల్లి లో విషాదం

(మన ప్రజా ప్రతినిధి ఫిబ్రవరి 27) //దౌల్తాబాద్ ఫిబ్రవరి 27:కుటుంబంలో తలెత్తిన ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఓ వ్యక్తి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన దౌల్తాబాద్ మండల కేంద్రంలో చోటుచేసుకుంది. మృతుడి భార్య చంద్రకళ తెలిపిన వివరాల ప్రకారం ఈ విషాద ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.ఘటన వివరాలు:దౌల్తాబాద్ మండలం సూరంపల్లి గ్రామానికి చెందిన పయ్యావుల యాదగిరి, చంద్రకళ దంపతులు గత 20 ఏళ్లుగా సూరంపల్లి లో నివాసముంటున్నారు. వీరికి ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. గత కొంతకాలంగా యాదగిరి తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారు. ఈ క్రమంలో ఇంట్లో తరచూ గొడవలు జరుగుతుండేవి.బుధవారం (ఫిబ్రవరి 26) రాత్రి 10:00 గంటల సమయంలో యాదగిరి మద్యం తాగి ఇంటికి వచ్చి భార్యతో గొడవకు దిగారు. గొడవ పెద్దది కావడంతో చంద్రకళ తన కుమార్తెను తీసుకుని, సమీపంలోనే అద్దెకు ఉంటున్న తన కుమారుడి వద్దకు వెళ్ళిపోయారు. మరుసటి రోజు ఉదయం వెలుగులోకి..గురువారం (ఫిబ్రవరి 27) ఉదయం 6:15 గంటలకు చంద్రకళ తిరిగి ఇంటికి వచ్చి చూసేసరికి, తలుపులు తీసి ఉన్నాయి. లోపలికి వెళ్లి చూడగా, యాదగిరి ఇంటి దూలానికి పసుపు రంగు తాడుతో ఉరివేసుకుని విగతజీవిగా కనిపించారు. వెంటనే కుమారుడిని పిలిచి ఉరి తీసి కిందకు దించినప్పటికీ, అప్పటికే ఆయన మృతి చెందారు.ఆర్థిక ఇబ్బందులు మరియు కుటుంబ కలహాల కారణంగానే తన భర్త మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నాడని, ఆయన మరణంపై తమకు ఎటువంటి అనుమానాలు లేవని భార్య చంద్రకళ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



# ఘనంగా స్వయం పరిపాల దినోత్సవం

మనప్రజాప్రతినిధి//అక్బర్ పేట్ భూంపల్లి:మోతె గ్రామంలో ఘనంగా స్వయం పరిపాల దినోత్సవం. ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాల దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో పిల్లలు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు. జిల్లా కలెక్టర్ గా బోరెము .రవిచంద్. డీఈఓ గా వినోద్ ప్రధానోపాధ్యాయులుగా అయితం వర్ష కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు భవ్య శ్రీ. అక్షయ ప్రణవ్ ఏం ఈ ఓ యశ్వంత్ డి పి డి ఈ ఓ. టీచర్లుగా అభిషేక్. శ్రీ వల్లిక. వైష్ణవి అలెక్స్. మోజేష్ శ్రీకర్. నందకిషోర్ మధు శ్రీ వర్ధన్. రిషిక్ శివ అఖిల్ వరుణ్. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పండిత్ ర్యాకం మల్లేశం అబ్రహం సత్యనారాయణ రెడ్డి హరికృష్ణ. నవిత మమత సంధ్య. పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# భూదాన్ భూముల ఆక్రమణలో తొలగించిన ఇండ్లవారి సర్వే..

మనప్రజాప్రతినిధి//ఖమ్మం జిల్లా:ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అర్హులైన పేదవారికి ప్రభుత్వం అండగా నిలుస్తుంది తొలగించబడిన ఇండ్లకు సంబంధించిన వారు సర్వే కు సహకరించాలి ఖమ్మం ఈ నెల 24 న ఖమ్మం అర్బన్ మండలం వెలుగుమట్ల గ్రామ భూదాన్ భూముల ఆక్రమణలో తొలగించబడిన ఇండ్లకు సంబంధించి, వ్యక్తుల సామాజిక, ఆర్థిక సర్వేను వెంటనే చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.తొలగించబడిన ఇండ్లకు సంబంధించిన వ్యక్తుల సామాజిక, ఆర్థిక సర్వే చేపట్టుటకు జిల్లాలోని 14 మంది తహశీల్దార్లకు ఆదేశాలు జారీచేసినట్టు కలెక్టర్ అన్నారు. ఇట్టి సర్వే అత్యంత త్వరితగతిన పూర్తిచేయుటకు తహశీల్దార్లకు కలెక్టర్ ఆదేశాలు జారీచేసినట్టు తెలిపారు. సామాజిక, ఆర్థిక సర్వే పూర్తయిన తర్వాత అర్హులైన వారికి ప్రభుత్వాదేశానుసారం నివాస స్థల పట్టాలు, ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపుకు చర్యలు చేపడతామన్నారు. తొలగింపబడిన ఇండ్లకు సంబంధించిన వ్యక్తులు, వారి వారి గ్రామాల్లో అందుబాటులో ఉండి, సర్వేకు సహకరించాలని కలెక్టర్ ఆ ప్రకటన లో పేర్కొన్నారు.





# ముందస్తు జాగ్రత్తలతో రోడ్డు ప్రమాదాల నివారణ





మనప్రజాప్రతినిధి// తెలుగు పత్రిక ఖమ్మంజిల్లా:పోలీస్ కమిషనర్ కార్యాలయం ఖమ్మం ముందస్తు జాగ్రత్తలు పాటించడంతోనే రోడ్డు ప్రమాదాల నుండి రక్షణ పొందవచ్చని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు.రోడ్డు ప్రమాదాలు, ప్రాణ నష్టాలను తగ్గించాలనే సంకల్పంతో రహదారి భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రతిష్ఠాత్మకంగా పోలీసు శాఖ రూపొందించిన 'అరైవ్.. అలైవ్' ప్రచార కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ప్రియదర్శని ఇంజనీరింగ్ కాలేజ్ లో విద్యార్థులకు, ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ట్రాఫిక్ పోలీసులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదల్లో గాయపడిన వారు కుటుంబ పోషణకు పడుతున్న ఇబ్బందులు,అనుభవాలను బాధితులు పంచుకున్నారు. విద్యార్థులు ఆటో డ్రైవర్లు ఆటో యూనియన్లు, లారీ యూనియన్లు,కళాశాల అధ్యాపకులు పాల్గొన్న ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. ప్రజల భాగస్వామ్యంతో రోడ్డు ప్రమాదాలను, మరణాలను తగ్గించడమే తమ ప్రధాన లక్ష్యమని చెప్పారు. రోడ్డు భద్రత ప్రాముఖ్యతను ప్రతి పౌరుడి మనసులో బలంగా నాటేందుకే అరైవ్ అలైవ్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సురక్షితంగా గమ్యానికి నిర్వహిస్తున్నఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని వివరించారు. ఈ ప్రచార కార్యక్రమం ద్వారా ప్రజలకు సురక్షిత డ్రైవింగ్ సంస్కృతిని అలవాటు చేసి, రోడ్డు భద్రతా వ్యవస్థలను పటిష్ఠం చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. విద్యార్థులు, ప్రముఖులు, మీడియా, ప్రజా ప్రతినిధులు, అన్ని ప్రభుత్వ శాఖల భాగస్వామ్యంతో రోడ్డు భద్రతలో తెలంగాణను దేశానికే ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్నది తమ ధ్యేయమని పేర్కొన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకపోవడం, కార్లలో సీటు బెల్టులు పెట్టుకోకపోవడం, వాహనం నడుపుతూ సెల్‌ఫోన్ వాడడం, మద్యం సేవించి నడపడం, సిగ్నల్ జంప్, స్టాప్ లైన్ దాటడం, హైవేలపై ఆటోల ఓవర్ లోడింగ్, ఎడమవైపు నుంచి ఓవర్ టేకింగ్ వంటి ప్రమాదకర అలవాట్లపై ఈ ప్రచారంలో ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు.చలికాలంలో దట్టమైన పొగమంచు కారణంగా రోడ్డు, ఎదురుగా వచ్చే వాహనాలు, పాదచారులు, జంతువులు, ట్రాఫిక్ సిగ్నల్స్ సరిగ్గా కనిపించవు. ముందున్న వాహనం లేదా ఆగి ఉన్న వాహనం ఎంత దూరంలో ఉందో అంచనా వేయడం కష్టమవుతుంది. ఈ నేపథ్యంలో, డ్రైవర్లు ఈ క్రింది జాగ్రత్తలు తీసుకుంటే ప్రమాదాలను సమర్థవంతంగా నివారించవచ్చని, వాన కాలం, చలి కాలంలో డ్రైవర్లు తీసుకోవలసిన కీలక జాగ్రత్తలు1.ముందుగానే ప్రయాణం మొదలు పెట్టండిపొగ మంచు వలన ఆలస్యం అయ్యే ప్రమాదం ఉంది. కాబట్టి గమ్యస్థానానికి చేరుకోవాల్సిన సమయాన్ని దృష్టిలో ఉంచుకొని, నిర్ణీత సమయం కంటే కొద్దిగా ముందుగానే బయలుదేరండి. తొందరపాటును నివారించడం ద్వారా డ్రైవింగ్ పై ఏకాగ్రత పెరుగుతుంది.2.అతివేగం, ఓవర్ టేకింగ్‌కు దూరంగా ఉండండిముందున్న వాహనాలు, రోడ్డు స్పష్టంగా కనిపించనందున అతివేగం, ఓవర్ టేకింగ్ అత్యంత ప్రమాదకరం. వేగంగా వెళ్లడం వలన వాహనం నియంత్రణ (కంట్రోల్) తప్పే ప్రమాదం ఉంది. ఓవర్ టేకింగ్ చేసేటప్పుడు ఎదురుగా ఉన్న వాహనం ఎంత దూరంలో ఉందో అంచనా వేయడం కష్టం.3.లో-బీమ్ లైట్లనే వాడండిపొగమంచులో హై-బీమ్ లైట్ల నుండి వచ్చే కాంతి విచ్ఛిన్నమై, ఎదురుగా చూడటం మరింత కష్టమవుతుంది. కాబట్టి, తప్పనిసరిగా (లో-బీమ్) హెడ్‌లైట్లను మాత్రమే వాడండి. (ఫాగ్ లైట్లు) ఉన్న యెడల, వాటిని కూడా ఉపయోగించాలి. ఇది మీ వాహనం ఎంత దూరంలో ఉందో ఇతరులకు స్పష్టంగా తెలుపుతుంది.4.సురక్షిత దూరాన్ని పాటించండిముందు ఉన్న వాహనానికి, మీ వాహనానికి మధ్య తగినంత సురక్షిత దూరాన్ని ఉంచండి. దీనివలన ముందు వాహనం సడన్ బ్రేక్ వేసినా, అంచనా తప్పినా దాన్ని ఢీకొట్టకుండా నివారించవచ్చు.5.నిర్దేశించిన లేన్లలోనే నడపండి ఇష్టం వచ్చినట్లు లేన్ క్రమశిక్షణ లేకుండా నడపడం వలన ముందున్న వాహనాలను గుర్తించడం కష్టమవుతుంది. నిర్దేశించబడిన లేన్లలో మాత్రమే వాహనాన్ని నడపండి.6.కిటికీ అద్దాలను కొద్దిగా దించండి వాహనాన్ని నడిపేటప్పుడు కిటికీ అద్దాలను కొద్దిగా దించడం వలన (పాక్షికంగా తెరవడం), పొగమంచు ఒకేదగ్గర కేంద్రీకృతం కాకుండా విచ్ఛిన్నమవుతుంది. దాని వలన డ్రైవర్ దృష్టి మెరుగు పడుతుంది.7.ఎక్కువ పొగమంచు ఉంటే వాహనం ఆపండికొన్నిసార్లు పొగమంచు తీవ్రత ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో ముందు ఉన్న వాహనాలు, రోడ్డు సరిగ్గా కనిపించకపోతే, గమ్యస్థానానికి వెళ్లాలనే తొందరలో తప్పులు చేయకుండా, సురక్షిత ప్రదేశంలో కాసేపు వాహనాన్ని ఆపివేసి, మళ్లీ ప్రయాణం కొనసాగించండి.8.అద్దాలను శుభ్రంగా ఉంచుకోండి పొగమంచు అద్దాలను కవర్ చేయడం వలన డ్రైవర్ దృష్టి తగ్గుతుంది. మీ వాహనం యొక్క ముందు, వెనుక కిటికీ అద్దాలను శుభ్రంగా ఉంచుకోండి. అవసరాన్ని బట్టి వైపర్లను, డీఫ్రాస్టర్లను వాడుతూ అద్దాలను స్పష్టంగా ఉండేలా చూసుకోండి.9.ఇండికేటర్లను ముందుగా ఉపయోగించండిమీరు ఎటువైపు వెళుతున్నారో వెనుక వచ్చే వాహనానికి ముందుగానే తెలిసేలా ఇండికేటర్లను ముందుగా ఉపయోగించండి. వెనుక వచ్చే డ్రైవర్లకు నిర్ణయం తీసుకోవడానికి తగినంత సమయం ఇచ్చేలా సంకేతం అందించండి.10.సడన్ బ్రేకింగ్ నివారించండిచలికాలంలో రోడ్డు తడిగా ఉండి, వాహనాలు స్కిడ్ అయ్యే ప్రమాదం ఎక్కువ. బ్రేకులను నెమ్మదిగా, జాగ్రత్తగా అప్లై చేయండి. సడన్ బ్రేకులు వేయడం వలన వాహనం అదుపు తప్పే ప్రమాదం ఉంది. నిర్దిష్టమైన వేగంతో వాహనాలను నడపడం ద్వారా స్కిడ్ కాకుండా నివారించవచ్చు. తెలంగాణ పోలీసు శాఖ చేసిన ఈ సూచనలను ప్రతి వాహనదారుడు తప్పక పాటించి, తమ ప్రయాణాన్ని సురక్షితంగా, విజయవంతంగా ముగించాలని విజ్ఞప్తి.కార్యక్రమంలో ఆర్టీవో జగదీశ్, ఏసీపీలు తిరుపతి రెడ్డి, రమణమూర్తి, శ్రీనివాసులు,కాలేజ్ చైర్మన్ నవీన్ సిఐలు మురళి, రాజు, సంజీవ్, సత్యనారాయణ పాల్గొన్నారు.

# నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ కౌన్సిలర్లకు ఘనంగా సన్మానం




-లయన్స్ క్లబ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పాలకవర్గానికి ఘనమైన సన్మానం

నేరేడుచర్ల (మనప్రజాప్రతినిధి దినపత్రిక): ఇటీవల నూతనంగా ఎన్నికైన నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ మరియు కౌన్సిలర్లకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం క్లబ్ ప్రధాన కార్యదర్శి షేక్ యూసుఫ్ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ , వైస్ చైర్మన్ కొనతం వెంకట్ రెడ్డి,నూకల సందీప్ రెడ్డి మాట్లాడుతూ, లయన్స్ క్లబ్ సేవలు అత్యంత ప్రశంసనీయం అని, ఎన్నో సంవత్సరాలుగా సమాజ సేవలో ముందుండి అవసరమైన వారికి సహాయ సహకారాలు అందిస్తున్న సంస్థగా లయన్స్ క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల గా గుర్తింపు పొందిందని అన్నారు. తమను సన్మానించినందుకు లయన్స్ క్లబ్ సభ్యులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు గుగులోతు రవి నాయక్,యారవలక్ష్మిశ్రీను, కొణతం మంజుల చిన్న వెంకటరెడ్డి,నన్నెపంగ శ్రీనివాస్,వాసజ్యోతి, , తాళ్లలావణ్య సురేష్ రెడ్డి, ఇంజమురి శ్రీకాంత్,ఇంజమూరి వెంకటమ్మ,షాహిన్ హుస్సేన్, అబ్దుల్ కలీమ్ బొలిశెట్టిలక్ష్మయ్య,ఆరూరి విజయలక్ష్మి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు గుండ్రెడ్డి సైదిరెడ్డి, కోశాధికారి సరికొప్పుల నాగేశ్వరరావు, డిస్ట్రిక్ట్ చైర్పర్సన్ బట్టు మధు, చల్లా ప్రభాకర్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి క్లబ్ సభ్యులు సూరిబాబు, మూలగుండ్ల వెంకటరెడ్డి, చిలకరాజు శీను, లాయర్ విశ్వనాథం, కందిబండ శ్రీనివాస్, కొనతం ఆదిరెడ్డి, శంకరాచారి, బాల వెంకటేశ్వర్లు, శావయ్య,నీలా శ్రీనివాస్,గుండా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాణస్వీకారం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పల్లా



మనప్రజాప్రతినిధి// దినపత్రిక,చేర్యాల, జనగామ :జనగామ నియోజకవర్గం, జనగామ జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన నూతనంగా ఎన్నికైన మున్సిపల్ పాలకవర్గం ప్రమాణస్వీకారం వేడుకకు జనగామ ఎమ్మెల్యే డాక్టర్. పల్లా రాజేశ్వర్ రెడ్డి,ముఖ్య అతిథిగా హాజరై వారిని అభినందించి శుభాకాంక్షలు తెలిపి సన్మానం చేశారు.ఐదు సంవత్సరాల పదవి కాలం విజయవంతంగా కొనసాగించాలని కోరారు.జనగామ పట్టణ ప్రజల సమస్యలను పరిష్కరించడంతో పాటు పట్టణ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.

# అంగన్ వాడి కేంద్రాల్లో నాణ్యమైన పౌష్టికాహారం



మన ప్రజాప్రతినిధి/మనకొండూరు తేదీ 27 ఫిబ్రవరి :అంగన్ వాడి కేంద్రాల్లో నాణ్యమైన పౌష్టికాహారంతో పాటు చిన్నారులకు మెరుగైన విద్యానందించడం జరుగుతుందని రహీంఖాన్ పేట సర్పంచ్ కముటం లావణ్య,ఉపసర్పంచ్ గడ్డమీది పద్మ అన్నారు.శుక్రవారం రహీంఖాన్ పేట అంగన్ వాడి కేంద్రంలో చిన్నారులకు యూనిఫామ్స్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్ వాడి కేంద్రాల ద్వారా ప్రభుత్వం గర్భిణులు, బాలింతలతో పాటు, మూడేళ్ళ లోపు చిన్నారులకు పౌష్టికాహారం అందించడం జరుగుతుందన్నారు.అనంతరం సర్పంచ్ కముటం లావణ్య, ఉపసర్పంచ్ గడ్డమీది పద్మ, పంచాయతీ కార్యదర్శి పులి సంధ్య ను శాలువాలతో సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అంగన్ వాడి టీచర్లు దర్శనాల స్వప్న, గుంటి ఐలవ్వ, ఏఎన్ఎం స్వరూప, ఆశ కార్యకర్త ఎల్లవ్వ తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక పూజలు నిర్వహించిన సర్పంచ్ మామిడి రాజు



మన ప్రజాప్రతినిధి/మనకొండూరు తేదీ 27 ఫిబ్రవరి :ఇల్లంతకుంట మండల కేంద్రం లోని బిక్క వాగులోకి కాళేశ్వరం జలాలు ప్రవేశించడంతో రైతులు ఆనందం వ్యక్తం చేశారు.మానకొండూర్ నియోజకవర్గ శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు కాళేశ్వరం ప్రాజెక్టు నుండి అన్నపూర్ణ జలాశయం ధ్వారా నీటిని విడుదల చేశారు అని ఇల్లంతకుంట సర్పంచ్ మామిడి రాజు తెలిపారు. ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు, ఇరిగేషన్ శాఖ అధికారులకు సర్పంచ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ ముగు నాగరాజు శర్మ, పంచాయతీ పాలకవర్గ సభ్యులు, రైతులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పలు విషయాలపై అవగాహన కార్యక్రమం




మన ప్రజా ప్రతినిధి కొండపాక (కుకునూరుపల్లి) :పదవ తరగతి వార్షిక పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు మానసిక ఒత్తిడిని అధిగమించి, ఆత్మవిశ్వాసంతో లక్ష్యాలను సాధించాలని ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు మామిడాల శ్రీనివాస్ ఉద్బోధించారు. కుకునూరు పల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పీఎం శ్రీ ఉన్నత పాఠశాల ప్రాంగణంలోశుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పలు విషయాలపై అవగాహన కల్పించారు.పరీక్షల సమయంలో పాటించాల్సిన పద్ధతులు, సమయ నిర్వహణ, ఒత్తిడిని ఎలా తగ్గించుకోవాలి వంటి అంశాలపై విద్యార్థులకు సూచనలు అందించారు.పరీక్షలకు ముందు సరైన ప్రణాళిక, పునశ్చరణ విధానం, ఆరోగ్యకరమైన ఆహారం తగిన నిద్ర అవసరమని తెలిపారు. ఎంఈఓ బచ్చలి సత్తయ్య మాట్లాడుతూ ఎలాంటి కార్యక్రమాలు విద్యార్థులు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు కార్యక్రమంలో విద్యార్థులు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# చేర్యాల మున్సిపల్ చెఎర్మన్,వైస్ చైర్మన్ పదవి బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పల్లా




మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,చేర్యాల,జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం, చేర్యాల పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన నూతనంగా ఎన్నికైన మున్సిపల్ పాలకవర్గం పదవీ బాధ్యతల స్వీకరణ వేడుకకు జనగామ ఎమ్మెల్యే డాక్టర్.పల్లా రాజేశ్వర్ రెడ్డి,ముఖ్య అతిథిగా హాజరై వారిని అభినందించి శుభాకాంక్షలు తెలిపి సన్మానం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఐదు సంవత్సరాల పదవి కాలం విజయవంతంగా కొనసాగించాలని కోరారు. చేర్యాల పట్టణ ప్రజల సమస్యలను పరిష్కరించడంతో పాటు పట్టణ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. కౌన్సిలర్ గా గెలిచిన, ఓడిపోయిన పన్నెండు వార్డుల అభ్యర్థులు ప్రతి ఒక్కరు తమ వార్డులలోని ప్రజల సమస్యలను తీర్చాలని అప్పుడే రాబోయే రోజుల్లో మీ మీద ప్రజలకు నమ్మకం ఏర్పడుతుందని అన్నారు.మున్సిపల్ అభివృద్ధిలో భాగంగా యాబై లక్షల చొప్పున పన్నెండు వార్డులకు నిధులు మంజూరయ్యాయని అలాగే వచ్చిన నిధుల తో వార్డులోని సమస్యల ను పరిష్కరించుకోవాలని తెలిపారు.అలాగే ఈ మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ విజయానికి పాటుపడిన సర్పంచులు, జడ్పిటిసిలు,ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు,మండల నాయకులు,గ్రామ నాయకులు,పట్టణ నాయకులు,అందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు.ఇలాగే ఎప్పుడు కలిసికట్టుగా ఉండి ప్రజల లోకి వెళ్లి ప్రజా సమస్యలు తీర్చాలని అన్నారు.ఈ కార్యక్రమం అనంతరం మూడు మండలాల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేయడం జరిగినది.ఇంకా ఈ కార్యక్రమంలో వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు,పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

# బాలికల సాధికారత పై అవగాహన కార్యక్రమం




మన ప్రజా ప్రతినిధి కొండపాక (కుకునూరు పల్లి) : మండలంలోని పిఎంశ్రీ పాఠశాల జిల్లా పరిషత్ హైస్కూల్‌లో బాలికల సాధికారతపై శుక్రవారం రోల్ మాడల్ ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో విద్యార్థినులు పాల్గొన్నారు. ఫిజియోథెరపీ డాక్టర్ భవ్య మాట్లాడుతూ బాలికలు విద్య, క్రీడలు, సాంకేతిక రంగాల్లో ముందంజలో ఉండాలని పిలుపునిచ్చారు. సమాజంలో ఉన్న అడ్డంకులను అధిగమించి తమ లక్ష్యాలను సాధించాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవడం, ఉన్నత విద్యావకాశాలు, ప్రభుత్వ పథకాల వినియోగం వంటి అంశాలపై మార్గదర్శనం ఇచ్చారు. అనంతరం ఎంఈఓ బచ్చలి సత్తయ్య మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి దోహదపడతాయని తెలిపారు. బాలికలు తమ ప్రతిభను వెలికితీసి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బంగారులొద్ది తండాలో ఫార్మర్ [రైతు] రిజిస్ట్రేషన్ చేస్తున్న AEO శ్రీలత



అక్కన్నపేట మండల్ //మన ప్రజా//ప్రతినిధ.27:కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఫార్మర్ రిజిస్ట్రేషన్ ను వెంటనే రైతులు వ్యవసాయ విస్తరణ అధికారి లేదా మీ సేవా కేంద్రాల వద్ద చేసుకోవాలని వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీలత అన్నారు .శుక్రవారం బంగారులోద్ది తండాలో మరియు రామవరం గ్రామంలో ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయడం జరిగింది.ఫార్మర్ రిజిస్ట్రేషన్ కొరకు రైతు పట్టా పాస్ బుక్ మరియు రైతు ఆధార్ కార్డు ,ఆధార్ లింక్ ఉన్న ఫోన్ OTP కొరకు తీస్కొని వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించవలసిందిగా కోరారు.ఫార్మర్ రిజిస్ట్రేషన్ లో భాగంగా ప్రతి రైతుకు రైతు గుర్తింపు నంబర్ వస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వానికి చెందిన పథకాలు వర్తించాలంటే ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందిగా కోరారు.రామవరం, గండిపల్లి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

# విద్యార్థులకు చేసిన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయి చేగుంట ఎంఈఓ నీరజ





మన ప్రజ ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట ఫిబ్రవరి 27 విశాల తెలంగాణ: చేగుంట మండలంలోని ఎంపీ యు పి ఎస్ పులిమామిడి లో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న పి. లక్ష్మి నర్సింహా రెడ్డి పదవి విరమణ కార్యక్రమం ఒక ప్రవేట్ ఫంక్షన్ హాల్లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చేగుంట ఎంఈఓ నీరజ హాజరై, వారికి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా వచ్చిన ప్రశంస పత్రాన్ని, పెన్షన్ ఆర్డర్ పత్రాన్ని అతనికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా చేగుంట మండల విద్యాధికారి నీరిజ మాట్లాడుతూ విద్యార్థులకు చేసిన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని, తన జీవితంలో అనేకమంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడం జరిగిందని, తాను విధులు నిర్వహించి న పాఠశాలలకు తన వంతు ఆర్థిక సాయం కూడా అందించాడని వారన్నారు. ఈ కార్యక్రమంలో తపస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చల్లా లక్ష్మణ్, తపస్ మండల అధ్యక్షులు రావుల వెంకటేష్, వివిధ సంఘాల నాయకులు మరియు ఎంఆర్సి సిబ్బంది ప్రవీణ్, బాలా గౌడ్, రమేష్,సంతోష్ రెడ్డి, వినోద, ఉపాధ్యాయులు శ్రీలత, విజయలత తదితరులు పాల్గొన్నారు

# సర్పంచ్ భర్త ఆగడాలను అరికట్టండి

## ఎంపీడీఓ కూ ఫిర్యాదు చేసిన ఉపసర్పంచ్, వార్డ్ మెంబర్లు



మన ప్రజ ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట ఫిబ్రవరి 27:చేగుంట మండలం పొలంపల్లి గ్రామానికి చెందిన ఉపసర్పంచ్ సత్యగౌడ్,వార్డు సభ్యులు కలిసి,గ్రామ సర్పంచ్ కొండి రాజ్యలక్ష్మి, భర్త కొండి స్వామి పై చేగుంట ఎంపీడీవో చిన్నరెడ్డికి, ఎంపీఓ విజయపాల్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ సత్యగౌడ్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ పాలకవర్గ సమావేశాలలో సర్పంచ్ భర్త కొండి స్వామి పాల్గొంటూ, ఉప సర్పంచ్ వార్డు సభ్యులను పట్టించుకోవడం లేదని, గ్రామపంచాయతీలో ఉన్న బాత్రూములను, పాలక వర్గానికి సమాచారం ఇవ్వకుండా, కూల్చివేసి ఇష్టానుసారంగా ప్రవర్తిస్తున్నారని, తన ఒంటెద్దు పోకడలతో నిర్ణయాలు తీసుకొని,గ్రామంలో అరాచకాలకు తెరతీస్తున్నారని, సర్పంచి భర్త పంచాయతీ కార్యాలయాన్ని ఒక గెస్ట్ హౌస్ మాదిరిగా ఉపయోగిస్తున్నారని, రోజు తన అనుచరులతో గ్రామపంచాయతీ కార్యాలయం కుర్చీలు వేసుకొని కూర్చుని కూర్చుంటున్నారని, సర్పంచ్ భర్త కోండి స్వామి అధికార దుర్వినియోగం చేస్తున్నారని ఉపసర్పంచ్ సత్యా గౌడ్అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు చౌడం స్వప్న, యాట మౌనిక, మైలారం రాజు, గరిగే మంజుల, కొండి కలమ్మ, శేఖర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# చేర్యాల రెవెన్యూ డివిజన్ లక్ష్యంగా తీర్మానాలు చేయండి

**-చేర్యాల పట్టణ ప్రజలే పాలకవర్గానికి అధిష్టానం**

**-నేను చేర్యాల గేటెడ్ కమ్యూనిటీకి ప్రధాన చౌకీదారుడిని**

**-జేఏసీ చైర్మన్ డాక్టర్ రామగళ్ళ పరమేశ్వర్**



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,చేర్యాల, జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం,చేర్యాల రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయడమే ఏకైక లక్ష్యంతో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ పాలకవర్గం తీర్మాణం చేసి ప్రభుత్వానికి అందజేయాలని జేఏసీ చైర్మన్ డాక్టర్ రామగళ్ల పరమేశ్వర్ సూచించారు.శుక్రవారం జేఏసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈనెల తొమ్మిదిన జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో అన్ని పార్టీలు కలిపి నలభై ఐదు మంది అభ్యర్థులు పోటీలో పాల్గొన్నారని,కేవలం పన్నెండు మందిని మాత్రమే కౌన్సిలర్లను పరిపాలన కోసం పంపించారన్నారు. ఆయా పార్టీలు బీఫాములు ఇచ్చినప్పటికీ పన్నెండు మందిని మాత్రమే ఆచితూచి ఏరి కోరి కౌన్సిలర్లు గా ఎన్నుకున్నారు.కాబట్టి ప్రజలే మీకు అధిష్టానం అని భావించి ఈ ప్రాంత ప్రజల చిరకాల కోరిక ఆకాంక్షను దృష్టిలో పెట్టుకొని ఈ ప్రాంత ప్రజల ఆశయం కోసమే పని చేయాలి తప్ప మీ పార్టీల ప్రయోజనం కోసమే,మీ నాయకుల మెప్పు కోసమో పనిచేయకూడదని సూచించారు.అందులో భాగంగానే ప్రజల దీర్ఘకాలిక ఆకాంక్ష అయినటువంటి రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కోసం మొదటి కౌన్సిల్ సమావేశంలోనే తీర్మానం చేసి ప్రభుత్వానికి పంపాలని తెలిపారు.అలాగే చేర్యాల పట్టణానికి ల్యాండ్ మార్కు అయినటువంటి పట్టణం నడిబొడ్డున గతంలో ఉన్నటువంటి గ్రామపంచాయతీ స్థలంలోనే మున్సిపల్ కార్యాలయాన్ని నిర్మించాలని, అంతేకాకుండా నిజాం ప్రభుత్వం నుండి ఉన్నటువంటి ఆస్పత్రిలో బస్తీ దవాఖాన గా మార్చి కొనసాగించాలన్నారు. గత పాలకవర్గంలో జరిగినటువంటి తప్పిదాలను సరిదిద్దే క్రమంలో ఉపాధి కోల్పోయిన చిరు వ్యాపారుల కుటుంబాలు చిన్న భిన్నం అయ్యారని, వారికి పునరావసం కల్పించడానికి షాపింగ్ కాంప్లెక్స్ లు నిర్మించాలని కోరారు. మేము ఎలాంటి జీతభత్యాలు కానీ గౌరవ వేతనాలు లేకుండా స్వయం ప్రకటిత చౌకీదర్ నని అన్నారు.ఎలాంటి భేషాజాలకు అనుమానాలకు తావులేదని మా చివరి ఊపిరి ఉన్నంతవరకు చేర్యాల ఈ ప్రాంత ప్రజల ఆకాంక్ష కోసం ఆత్మగౌరవం కోసం పనిచేస్తానని తెలిపారు. ఈ ప్రాంత ప్రజలతోటి సంబంధం ఉన్నటువంటి రాజకీయ పార్టీలు,నాయకులు ఈ ప్రాంతాన్ని విస్మరిస్తే ఎంతటి వారినైనా జేఏసీ ప్రశ్నిస్తుందని పేర్కొన్నారు.రేపటి రోజుల్లో జేఏసీని మరింత పటిష్ట పరిచి 2026 లోపు రెవెన్యూ డివిజన్ సాధించడం కోసం మడమ తిప్పని పోరాటం చేస్తున్నామని అన్నారు.అన్ని రాజకీయ పార్టీలు జేఏసీలో భాగస్వాములై కలిసి రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జేఏసీ ప్రతినిధులు అందె అశోక్,అందె బీరయ్య, బుట్టి సత్యనారాయణ, తాడెం వెంకట స్వామి, సుందరగిరి భాస్కర్, ఈరి భూమయ్య, బోదాసు మైసయ్య, రామగళ్ల నరేష్,బెల్లపు నరేష్,ఉప్పల రాములు,గుండె ఉదయ్,పిల్లి చంద్రం, పోలోజు వెంకటాద్రి, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు మానుకోవాలి

మన ప్రజా ప్రతినిధి దినపత్రిక, చేర్యాల ,జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం,దూల్మిట్ట మండల కేంద్రంలో శుక్రవారం షాదీ ముబారక్,కళ్యాణ లక్ష్మి,చెక్కుల పంపిణీ కార్యక్రమానికి వచ్చినఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీపై అసత్య ఆరోపణలు,బురదజల్లే పనులు చేశారని,అలాగే ప్రభుత్వ కార్యక్రమాలల్లో,పార్టీ కార్యక్రమాలలో ప్రభుత్వం పై అర్థరహితమైన విమర్శలు చేస్తున్నాడని అలాంటి అబద్ధపు ఆరోపణలను ఖండిస్తున్నానని జాలపల్లి సర్పంచ్ చెట్కూరి కమలాకర్ యాదవ్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ,,,ప్రభుత్వం ఏర్పడి కేవలం ఇరవై ఏడు నెలలే అవుతుంది ప్రజలు మా ప్రభుత్వానికి ఐదు సంవత్సరాల కాలపరిమితి ఇచ్చారని ఇప్పటికే ఎన్నికలలో ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీలను అమలు చేశామని రాబోవు రోజుల్లో మరిన్ని హామీలను నెరవేర్చడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తారని తెలియజేస్తూ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి,మాటలను ప్రజలు అసహ్యించుకుంటున్నారని ఇప్పటికైనా ప్రభుత్వంపై అలాంటి అసత్య ఆరోపణలు చేయడం మానుకోవాలని హెచ్చరించారు



ఎమ్మెల్యే పల్లా వ్యాఖ్యలను ఖండించిన జాలపల్లి సర్పంచ్ చెట్కూరి కమలాకర్ యాదవ్

